www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 06 | జనవరి | 2025
పేజీలు 8

## కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌సిగ్నల్



-కూనంనేని కృషితో నెరవేరనున్న దశాబ్దాల కల

2 లో

# మక్క పైనే రైతన్న ఆశలు



-ధర తగ్గిన మిర్చి.... దిగుబడి రాని పత్తి
-ఉమ్మడి జిల్లాలో పెరిగిన మొక్కజొన్న సాగు

ప్రజాపక్షం/ఖమ్మం : ఖరీఫ్‌లో రైతుల ఆశలన్నీ మొక్కజొన్న పంట పైనే ఉన్నాయి. అనువు తప్పిన వర్షాల కారణంగా వర్షాకాలం పంటల్లో వరి తప్ప మిగిలిన పంటలకు సంబంధించి రైతులు దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా పత్తి సాగు చేసిన రైతులకు ఈ ఏడాది తీవ్ర నష్టం వాటిల్లింది. అతివృష్టి కారణంగా పత్తి ఎదుగుదల లేకపోవడం, ఎదిగిన చేను సరైన కాపును ఇవ్వకపోవడంతో ఎకరాకు మూడు నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు. పత్తి తొలగించి

మిగతా 2లో..

# అంబురాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు

-కార్పోరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం
-అభివృద్ధి కాముకుడు కూనంనేని : సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



ప్రజాపక్షం/భద్రాచలం : కొత్తగూడెంపాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయితీలను కలుపుతుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేయడంపై కొత్తగూడెం నియోజకవర్గం ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పోరేషన్‌గా మార్పు చెందడంతో నగరాలకు ధీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది అకాశాలు మెరుగుపడే ఛాన్స్ ఏర్పడనున్నాయి.
కార్పోరేషన్ ఏర్పాటుపై పట్టుపట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ్యులు,

మిగతా 2లో..

# వ్యాపారుల మాయాజాలం..!






-రసాయనక ఎరువులపై అదనపు వసూలు
-చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాపక్షం/ముదిగొండ : వ్యవసాయం రైతులకు వ్యయసాయంగా మారింది. ఏ ఏటికాయేడు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరుగుతుండగా అందుకు అనుగుణంగా ధరలు లభించకపోవడం రైతులను మరింత కుంగదీస్తుంది. మరోవైపు ప్రకృతి ప్రతి కూలతలు దెబ్బ తీస్తుండగా ప్రభుత్వం నుంచి అవసరమైన చేయూత కరువైంది. ఈ నేపథ్యంలో ఎరువులు, పురుగు మందులు ధరలను పెంచి ముదిగొండ మండల వ్యాప్తంగా ఫర్టిలైజర్ వ్యాపారుల దోపిడీ కొనసాగుతోంది. ఈ వసూళ్లు అన్నదాతల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద ఇంతవరకు పెట్టుబడి సహాయం అందించిక పోవడంతో రైతులు అప్పులు చేయక తప్పడం లేదు. ప్రస్తుతం రబీ సీజన్లో మొక్క జొన్న, వరి విత్తనాలను వేసి రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రతిసారి

మిగతా 2లో..

## సుప్రీంకోర్టుకు పోతున్నాం..
# చందాలివ్వండి



-ఉమ్మడి జిల్లాలో వసూళ్ల దందా
-యాభైవేలు అడిగి వందతో సరి

ప్రజాపక్షం/ఖమ్మం : సుప్రీం కోర్టుకు పోతున్నాం చందాలు ఇవ్వండి అంటూ ఇప్పుడు ఖమ్మంజిల్లాలో కొన్ని ముఠాలు వసూళ్ల దందాకు పాల్పడుతున్నాయి. అధికారులు, అనాధికారులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలను నకిలీ విలేకరులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల సుప్రీం కోర్టు ఇండ్ల స్థలాలకు సంబంధించిన ఓ తీర్పును వెలువరించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో హౌజింగ్ సొసైటీలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియను నిలిపివేయాలని తీర్పునిచ్చింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టు సంఘాలు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే ప్రక్రియలో ఉండగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వసూళ్ల రాయుళ్లకు వరంలా మారింది. మా జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పున సవాల్ చేస్తూ జర్నలిస్టులం సుప్రీం కోర్టులో పిటిషన్ వేస్తున్నాం. ఇది చాలా ఖర్చుతో

మిగతా 2లో..

# మక్క పైనే రైతన్న ఆశలు

(మొదటిపేజీ తరువాయి)
రబీలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మెట్ట భూముల్లో ప్రస్తుతం ఎటు చూసినా మొక్కజొన్న పంటే కనిపిస్తుంది. పది రోజుల పంట నుంచి తలవెన్ను వచ్చే దశ వరకు వివిధ దశల్లో మొక్కజొన్న పంటతో మెట్ట భూములు కళకళలాడుతున్నాయి. గడిచిన మూడేళ్లుగా మొక్కజొన్న సాగు రైతుకు కలిసి వస్తుంది. పెట్టుబడి తక్కువగా ఉండడం దిగుబడి కూడా ఆశాజనకంగా ఉండడంతో రైతులు మొక్కజొన్నపై దృష్టిసారించారు. గతేడాది క్వింటా రెండు వేలకు పైబడి ధర పలికింది. ఈఏడాది కూడా ధర ఎక్కువగానే ఉంటుందన్న ఆశతో రైతులు ఉన్నారు. మిర్చి తోటలు బాగానే ఉన్న ధర ఇబ్బంది కరంగా ఉంది. గతేడాది ఇదే సీజన్‌లో రూ. 16వేల నుంచి రూ. 20 వేల క్వింటా మిర్చి ధర ఉండగా ఈ ఏడాది రూ. 12 వేల నుంచి రూ. 14వేలకు మించి పలకడం లేదు. గతంలో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచిన రైతుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. రూ. 20వేల పైచిలుకు ధర పలికినప్పుడు విక్రయించడానికి వెనకముందులాడి మరింత ధర పెరుగుతుందని ఆశపడ్డ రైతులకు ఇప్పుడు తీవ్ర నిరాశ ఎదురైంది. అప్పుడే విక్రయిస్తే బాగుండేదన్న భావన వ్యక్తమవుతుంది. కొంత మంది రైతులు ధర పెరిగితే అప్పులు తీరుతాయన్న ఆశతో నిల్వ చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. సన్న రకం ధాన్యం సాగు చేసిన రైతుల పరిస్థితి ఆశాజనకంగా ఉండగా లావు రకాలు సాగు చేసిన ధాన్యం రైతుల పరిస్థితి కూడా ఇబ్బందికరంగానే ఉంది. మొత్తంగా ఈ ఏడాది రైతుల పరిస్థితి కొంత మేర ఆశాజనకంగానే ఉన్నట్లు సమాచారం.

# సుప్రీంకోర్టుకు పోతున్నాం.. చందాలివ్వండి

(మొదటిపేజీ తరువాయి)
కూడుకున్నది కాబట్టి మీరు చందాలు ఇవ్వాలంటూ ఉమ్మడి జిల్లాలో రెండు మూడు ముఠాలు పైన పేర్కొన్న వివిధ వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. ఈ ముఠాల్లో ఏ ఒక్కరూ కూడా జర్నలిస్టులు కాదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఒక ప్రాంతంలో ఒక పత్రిక పేరు, మరో ప్రాంతంలో మరో పత్రిక పేరు లేదా ఛానల్ పేరును ఉపయోగిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారు. కొద్ది రోజుల క్రిందట ఓ సంక్షేమ వసతి గృహానికి వెళ్లి నేను ప్రజాపక్షం రిపోర్టర్‌ను మాది జిల్లా మహాసభ ఉంది రూ. 5వేలు ఇవ్వండి అంటూ వార్డెన్ డిమాండ్ చేశారు. ప్రజాపక్షం విలేకరి పరిచయం ఉండడంతో వెంటనే వసతి గృహ సిబ్బంది స్థానిక విలేకరికి సమాచారం ఇవ్వగా అతను పరారయ్యాడు. ఇది కేవలం ఒక ఘటన మాత్రమే. ఇటువంటి ఘటనలు కోకొల్లలు. వసతి గృహంలో సిసి పుటేజీని పరిశీలించగా ఆ వ్యక్తి మీడియాకు సంబంధం లేని వ్యక్తిగా నిర్ధారణ జరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గడిచిన నెల రోజులుగా ఇదే రకమైన వసూళ్లకు పాల్పడుతున్నారు. అంతకు ముందు మహాసభల పేరుతో వసూళ్లు చేస్తున్నారు. ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో మహాసభ జరుగుతుందని ఒక్కో చోట ఒక్కో జర్నలిస్టు సంఘం పేరు చెబుతుండడం తద్వారా ఎంతో కొంత పిండుకోవడం అలవాటుగా మారింది. ప్రధాన పత్రికలు, ఛానెళ్ల పేరు చెప్పి ఫోన్‌లు చేయడం, బెదిరింపులకు పాల్పడడం గమనార్హం. రూ. 50వేల వరకు డిమాండ్ చేయడం కాదు కూడదంటే చివరకు వంద రూపాయైన ఇవ్వండి సరిపెట్టుకుంటాం అంటున్నారట. తొలుత బెదిరింపులు తర్వాత వంద రూపాయలకు కాళ్ల బేరానికి దిగడం చేస్తున్నారు. వీరిలో ఎవరు మీడియా వ్యక్తులు కాకపోవడమే ఇప్పుడు చర్చనీయాంశమైంది. వ్యాపార వర్గాలు, అధికారులు లేదా ఇతరులు ఎవరు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం కూడా చర్చనీయాంశమవుతుంది. వచ్చిన వారు జర్నలిస్టులా కాదా సుప్రీం కోర్టుకు మా చందాలకు లింక్ ఏమిటన్న ఆలోచన చేయకుండా ఎంతో కొంత ఇచ్చిన వదిలించుకుందాం లేకుంటే... అన్న ఆలోచనలో ఉన్నారు తప్ప ఫిర్యాదు చేయడం లేదన్న చర్చ కూడా సాగుతుంది. ఒక రకంగా నకిలీలను వసూళ్ల రాయుళ్లను వ్యాపారులు, అధికారులు ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. తమ దందాలు ఎక్కడ బయటపడతాయోనని జర్నలిస్టు అయితే ఏమిటి, కాకపోతే ఏమిటి ఎంతో కొంత ఇచ్చి వదిలించుకుందామన్న ధోరణిలో ఉన్నారు తప్ప మరో ఆలోచన చేయడం లేదు. మొత్తంగా ఈ వసూళ్ల దందాలో ఉన్న వ్యక్తులు చిన్నదో పెద్దదో లేదా కనీసం యూట్యూబ్ ఛానెల్స్‌లో కూడా పనిచేసే వారు కాకపోవడం శోచనీయం. వీరి వసూళ్ల కారణంగా మొత్తం జర్నలిస్టు వ్యవస్థపైనే దూరాభిప్రాయం ఏర్పడుతుంది. ఎవరైతే విలేకరేగా అనే భావన కొందరిలో ఏర్పడుతుండడం శోచనీయం. కొన్నిజిల్లాల్లో నకిలీ రిపోర్టర్లకు సంబంధించి చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు వర్కింగ్ జర్నలిస్టులు ఫిర్యాదులు చేస్తున్నారు. మరి ఈ వసూళ్ల దందాను నిలువరించేది ఎలానో....

# వ్యాపారుల మాయాజాలం..!



(మొదటిపేజీ తరువాయి)
ఎరువులు, విత్తనాలు కొరత లాగే ఈ సీజన్లో కూడ మండల వ్యాప్తంగా ఫర్టిలైజర్ ఎరువులు విత్తనాలు కొరత ఏర్పడింది. దీంతో వ్యాపారులు అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తూ జీరో దందా కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం రైతులకు కావాల్సిన యూరియా బస్తా బహిరంగ మార్కెట్లో రూ. 270 ఉండగా వ్యాపారులు రూ.370, 2020 ఎరువు బస్తా మార్కెట్లో రూ. 1150 ఉండగా వ్యాపారులు 1250 రూపాయలకు బ్లాక్ లో విక్రయిస్తున్నారు. సొసైటీ ఆధ్వర్యంలో సరఫరా చేస్తున్న యూరియా సన్నరకం కావడం చల్లటానికి అనువుగా లేక పోవడం కారణంగా లావు రకం యూరియా కోసం రైతులు అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో అధికారులు పట్టించుకోక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ముదిగొండ మండల పరిధిలోని 35 ఫర్టిలైజర్ వ్యాపారుల షాపులు ఉన్నాయి. ఇవి కాక ముదిగొండ, కమలాపురం, బాణా పురం, గోకినపల్లి తదితర గ్రామాల్లో మరో ఆరు అనధికార ఫర్టిలైజర్ షాపులు కొనసాగుతున్నాయి. ప్రతి ఫర్టిలైజర్ షాపును నెలకు నాలుగు సార్లు తనిఖీ చేయాల్సిన మండల వ్యవసాయ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. జిల్లా అధికారులు కనీసం అటువైపు చూసినా పాపాన పోలేదు. ఫర్టిలైజర్ షాపుల్లో బయో మెట్రిక్ అమలు కాక పోవడంతో విచ్చలవిడిగా ఎరువులు, మందులు బ్లాక్ మార్కెట్ కు తరలి పోతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యాపారులు పెద్ద ఎత్తున నిల్వ చేసుకుని ఎరువులను అధిక ధరలకు రైతులకు అంటగడుతూ జీరో దందా కొనసాగిస్తున్నారు. రైతులకు ఎలాంటి రశీదులు ఇవ్వకుండా విక్రయాలు చేపడుతున్న ఫర్టిలైజర్ వ్యాపారుల పై అధికారుల పట్టింపే లేకుండా పోతుంది. అధికారులు నెల వారీ అమ్యామ్యాల కారణంగానే తనిఖీలు చేయకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు పెడతామని చెబుతున్న వ్యవసాయ శాఖ అధికారులకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న తతంగం అంతా కనిపించడం లేదా అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు అక్రమంగా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు చేసి అధిక ధరల దోపిడీ నుంచి కాపాడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌సిగ్నల్

ప్రజాపక్షం/ఖమ్మం : ఉమ్మడి ఖమ్మంజిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరనున్నది. కొత్తగూడెం ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే ప్రాంతాభివృద్ధితో పాటు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్ ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. పలుమార్లు ప్రకటనలు వచ్చిన కార్యరూపం దాల్చలేదు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రెండవ దఫా శాసన సభ్యునిగా ఎన్నికైన తర్వాత విమానాశ్రయ నిర్మాణం, కార్పోరేషన్ ఏర్పాట్లపై దృష్టిసారించి రెండింటిలోనూ విజయం సాధించారు. కొత్తగూడెం ప్రాంతంలో ఎయిర్‌పోర్టుకు సంబంధించి సర్వే చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రూ. 38 లక్షల నిధులను విడుదల చేసింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ విమానాశ్రయ నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అని నా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోరికను నెరవేరుస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు. సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు.

# అంబురాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు



(మొదటిపేజీ తరువాయి)
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పోరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు జరిపి బాణా సంచాకాల్చి, మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పోరేషన్ ఏర్పాటు ఎంఎల్‌ఏ కూనంనేని కల అని, ఇందు కోసం ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రదింపులు సత్ఫలితాన్ని ఇచ్చాయని అన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు కావడం వల్ల జంటపట్టణాలతో పాటు సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, కందుల భాస్కర్, ఎస్‌కె ఫహీం, మాచర్ల శ్రీనివాస్, పాలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణ చారి, రామ్మూర్తి, యాకూబ్, బండి రమేష్, ఖయ్యూం, లక్ష్మీ, అజయ్, యాండ్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ అరెస్టు

ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రౌడీ షీటర్ పేరెల్లి ప్రవీణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మం టూటౌన్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. గత నెల ఇందిరా నగర్ కాలనీలో రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఓ ఇంటిని మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. ఈ క్రమంలో సదరు సిబ్బందిని ప్రవీణ్ అడ్డుకుని దాడికి పాల్పడి జేసిబిని ధ్వంసం చేశాడు. దీనిపై టూటౌన్‌లో కేసు నమోదైంది. గతంలో ప్రవీణ్‌పై భూకబ్జాలు, బెదిరింపులకు పాల్పడుతూ పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. జైలు జీవితం అనుభవించి సత్ప్రవర్తనపై బయటకు వచ్చిన ప్రవీణ్ తిరిగి దౌర్జన్యాలకు పాల్పడడం, నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేయించడం, బెదిరింపులకు పాల్పడడంతో తిరిగి జైలుకు వెళ్లి ఇటీవల మధ్యంతర బెయిల్‌పై బయటకు వచ్చిన ప్రవీణ్ పలు నేరాలకు పాల్పడుతున్నాడు. ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఇతనిపై 35 కేసులు నమోదయ్యాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిధంగా వరుస నేరాలకు పాల్పడడంతో అతనిపై ఆర్గనైజ్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## సాగర్ కాలువలో యువకుడు గల్లంతు

ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని లోకవరం గ్రామం వద్ద ఆదివారం ఉదయం సమయంలో పరిమి శివ (19) తో పాటు అతని స్నేహితుడు ముగ్గురు కలిసి సాగర్ కాలు వద్దకు సెల్ఫీ దిగుతుండగా ప్రమాదవశాత్తు ఇద్దరు కాలువలోపడ్డారు. ఒక యువకుడు ఒడ్డుకు చేరగా మరో యువకుడు గల్లంతు అయ్యాడు. సమీపంలో ఉన్న ప్రజలు ఎంత ప్రయత్నించినా మృతదేహం లభించలేదు. విషయం తెలుసుకున్న కల్లూరు పోలీస్ అగ్నిప్రమాద కేంద్రం వారు. అంబులెన్స్ వారు. ప్రమాద స్థలానికి చేరుకొని విషయాలను తెలుసుకొని గల్లంతయిన యువకుని భౌతిక దేహం కోసం వెతుకులాట ప్రారంభించారు. ఆయన సాయంత్రం వరకు దొరకలేదు. శివ తల్లి కుటుంబీకులు లబోదిబోమంటూ ఏడుపులతో హోరెత్తుతుంది. తూర్పులోకరం, పడమరలోకరం, పుల్లయ్య బంజర తదితర గ్రామాల వారు కాలువవద్దకు చేరుకొని మృతదేహం కొరకు వెతుకులాటం ప్రారంభించడంతో పాటు కాలువలు చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. యువకుడు కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం కావడంతో కాలు వద్దకు స్నేహితులతో వెళ్లి సెల్ఫీ దిగుతుండగా ఈ సంఘటన జరిగింది.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. ఆదివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని కొత్తగూడెం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పగడాల మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ సక్రమంగా జరగలేదన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి కానందున మరి కొంత సమయం సర్వే చేసేందుకు గడువు పెంచాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధంసలాపురం సర్వే నెం.408లో కొత్తగూడెంలో స్మశానవాటికకు గతంలో నాలుగున్నర ఎకరాల స్థలాన్ని కేటాయించారని అక్కడ ఎటువంటి వసతులు లేవని ఆయన తెలిపారు. స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చింతకాయల వెంకటేశ్వర్లు, కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హన్మంతరావు, 14వ డివిజన్ కార్యదర్శి ప్రతానపు రామనాథం, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బుడిగె వెంకన్న, మత్స్య సొసైటీ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు, పోతురాజు వెంకటేశ్వర్లు, రావుల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప సేవలు అభినందనీయం

**-10 ఐరన్ చిలేషన్ ఇంజక్షన్ మిషన్లు వితరణ**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తలసేమియా చిన్నారులకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఓలివ్ క్రిప్టో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గాదె బారవి తెలిపారు. తమ సంస్థ తరుపున తలసేమియా చిన్నారుల కోసం 10 ఐరన్ చిలేషన్ ఇంజక్షన్ మిషన్లను వితరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఖమ్మం నగరంలోని రితన్య ఆసుపత్రిలో గల సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా డేకేర్ సెంటర్‌ను గాదె బారవి సందర్శించారు. డేకేర్ సెంటర్‌లో తలసేమియా చిన్నారులతో కలిసి ముచ్చటించారు. వైద్యులు సలహాలు పాటించాలని సూచించారు. చిన్నారులు రక్తం ఎక్కించుకున్న తర్వాత వారి శరీరంలో పెరిగే ఐరన్‌ను తొలగించేందుకు మందులకన్న ఇంజక్షన్లను వినియోగించడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంకల్ప సంస్థ బాధ్యులు దాతల సహకారం కోసం సంప్రదిస్తున్నారు. గాదె బారవి తమ కంపెనీ తరుపున 10 మిషన్లు అందిస్తామని సంస్థ బాధ్యులకు హామీ ఇచ్చారు. సంకల్ప సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి చిన్నారులు రక్తం ఎక్కించుకోవడం ద్వారా రక్తంలో ఐరన్ శాతం పెరిగిపోతుందన్నారు. ఐరన్ శాతాన్ని తగ్గించేందుకు ఇంజక్షన్ ద్వారా మందును చిన్నారి శరీరంలోకి సుమారు ఎనిమిది గంటల పాటు ఎక్కించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. 10 ఇంజక్షన్ మిషన్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన దాత బారవికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక్కో మిషన్ విలువ రూ. 45 వేలు ఉంటుందని రవిచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డి. నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి. పావని, పి. అనిత, పి. ఉదయ్‌భాస్కర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.12వేలు ఇవ్వాలి

**వ్యకాస జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు**



**ప్రజాపక్షం/చింతకాని:** రాష్ట్రప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు ఇస్తానన్న హామీ తెల్లరేషన్‌కల్గి ఉండి భూమిలేని నిరుపేద కుటుంబాలన్నింటికి రూ.12వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం చింతకాని మండలం నేరడ గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ఉపాధి హామీ పనికి వెళుతున్న కుటుంబాలకు మాత్రమే రూ.12వేలు ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల్లో జాబ్ కార్డు లేని యకుటుంబాలు ఎన్నో ఉన్నాయని భూమి లేని నిరుపేద కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఉపాధిహామీ అనుసంధానం చేయడం తగదన్నారు.తెల్లరేషన్ కలిగి ఉండి భూమిలేని ప్రతి కుటుంబానికి ఎలాంటి షరతులు లేకుండా రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల హామీ అయిన వృద్ధులకు రూ.4వేల పెన్షన్,వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ వెంటనే పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో నేరడ సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి,మండలకమిటీ సభ్యులు పెరిక ప్రభాకర్,గోగుల ఆది,నాయకులు వేముల జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్య పట్ల ప్రభుత్వం వివక్షత విడనాడాలి

**-ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**
**-ఏఐఎస్ఎఫ్ ఖమ్మంజిల్లా సమితి డిమాండ్**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పేదల విద్య పట్ల ప్రభుత్వం వివక్షత విడనాడాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ డిమాండ్ చేశారు. కెజిబివి పాఠశాలల్లో విద్యను బోధించే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తుండడంతో ఆయా పాఠశాలల్లో విద్య కుంటుపడిందన్నారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ కెజిబివి పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు 22 రోజులుగా సమ్మె చేస్తున్న వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యాబోధన కుంటుపడిందన్నారు. కెజిబివి పాఠశాలలో చదివే విద్యార్థులు పేద, మధ్య తరగతి విద్యార్థులని వారి విద్య పట్ల ప్రభుత్వం వివక్షత ప్రదర్శిస్తుందన్నారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఇంకా సిలబస్ పూర్తి కాక విద్యార్థినిలు ఆందోళన చెందుతున్నారన్నారు. గురుకులాలు, కెజిబివిలలో నాణ్యమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించడం లేదని దీనితో అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. అయిన ప్రభుత్వానికి చలనం లేదన్నారు. తక్షణమే ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్, వంశీ, జిల్లా కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, రవి, గణేష్, సాయి, నాగరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఆదివారం జూలూరుపాడు మండల కేంద్రం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ఐక్యమత్యానికి దోహదపడతాయని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వాలు యువతకి మండల కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించాలని, మండల కేంద్రంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న మేనేజ్మెంట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, గుండే పిన్ని వెంకటేశ్వర్లు, యలంకి మధు, షేక్ చాంద్ పాషా, నిర్వాహకులు రాయల సిద్దు, కల్లోజు నరేష్, వినోద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/చింతకాని :** ఆరోగ్య తెలంగాణ నే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చింతకాని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు అన్నారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండలపరిధిలోని నాగిలిగొండ గ్రామానికి చెందిన మామిళ్ల మౌనిక కు రూ.32,500 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం మౌనికకు అందజేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తుందిని అన్నారు.తమకు చెక్కులు మంజూరీకి కృషిచేసిన ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,చింతకాని సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి,జిల్లా నాయకులు మడుపల్లి భాస్కర్,యూత్ కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున,గ్రామశాఖ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్,నాయకులు గడ్డం రామారావు, చాట్ల చంద్రం,ఏపూరి సత్యం,పంది వీరభద్రం,కృష్ణయ్య,మురళి పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/చింతకాని :** డీప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సు మేరకు ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ నుండి సీతంపేట గ్రామానికి మంజరైన రూ.15 లక్షల సీసీ రోడ్ల పనులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గ్రామల్లో మౌలిక వసతుల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు,సీతంపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి బసవయ్య,మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు,ఆళ్ల రవీందర్,నారపోగు కోటయ్య,నాయకులు బూర ఏడుకొండలు,పర్చగాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లా గంగ పుత్ర (బెస్త) సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఆదివారం ఖమ్మం వైరా రోడ్డులోని కోణార్క్ హోటల్‌లో జిల్లా గంగ పుత్ర సం ఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారి కోసం ప్రత్యేకంగా ఫిష్ మార్కెట్లను ఏర్పాటు చేయడంతో పాటు వ్యాపారంలో లాభాలు పొందేలా ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మత్స్య శాఖాధికారి శివప్రసాద్ మాట్లాడుతూ గంగ పుత్రులు ఐకమత్యంగా ఉంటూ వారి వృత్తిని కొనసాగించాలన్నారు. వారికి ఏ సమస్య వచ్చిన ప్రభుత్వం తరుపున సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి, సంఘం జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న, కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, యూత్ ప్రధాన కార్యదర్శి దేశబోయిన సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి పాకాల ఉపేందర్, యూత్ అధ్యక్షులు అంబటి సుధాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్పందించి గుడిసెవాసులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** వేంసూరు మండల పరిధిలోని వేంసూరు మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న భూ పోరాటం ఉధృతం పేదల పెద్ద సంఖ్యలో పాల్గొని గుడిసెలు వేసుకోవటం జరుగుతుంది. గుడిసెలను గుడిసె వాసులను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పడ్డ భూముల్లో ఇల్లు లేని పేదలు అట్టి భూములను శుభ్రం చేసి గుడిసెలు వేసుకుంటున్నారని పేదల బాధలను ప్రభుత్వం గమనించి వెంటనే వారికి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఇల్లు ఇస్తామని చెప్పి పేదలకు ఇల్లు వస్తాయని చెప్పి డబల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని సంక్రాంతి నుంచి పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని వేంసూరులో కూడా గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇల్లు ఇవ్వాలని కోరారు. పేదల యొక్క సమస్యల దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్కే రంజాన్ బి, సిపిఐ వేంసూరు కార్యదర్శి లాల్ మహమ్మద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాగసిరి వెంకటేశ్వరరావు, అంజమ్మ హమీద్, బాలకృష్ణ, పుల్లమ్మ ,సైదాబీ, సరోజిని, వెంకటమ్మ, ఇజ్రాయిల్, రాంబాబు, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం

## ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ,



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణకు జరిగిన ఆత్మీయ అభినందన సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క సారథ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. భట్టి విక్రమార్క సహకారంతో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపునిస్తుందని అన్నారు. వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా తనను సన్మానించడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. జిల్లా



కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపాల్ చైర్మన్ జైపాల్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, కొప్పురావూరి వెంకటకృష్ణ, కట్టా కృష్ణార్జున్‌రావు, దూదిపాళ్ళ నాగేశ్వరరావు, మచ్చా బుజ్జి, పాదిల హరినాథ్, నాయుడు వరుణ్, దాసరి దానియేల్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొంతు రాంబాబు, వనమా చిన్ని, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి కిరణ్, కొప్పురావూరి శబరినాధ్, నూకల వాసు, బోళ్ళ గంగారావు, దార్న రాజశేఖర్, బిడికె.రత్నం, పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసి 4 ఆఫ్ లోడింగ్‌లో ప్రమాదం

## -దొంగ చాటుగా భద్రాచలం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించిన దుర్గా ఓబి కంపెనీ
## -ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ వై రాంగోపాల్

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ఏరియాలోని ఓసి 4 దుర్గా ఆఫ్ లోడింగ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికునికి నాలుగు రోజుల క్రితం యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదంలో కార్మికునికి తీవ్ర గాయాలు తగిలి రెండు కాళ్లు విరిగినట్లుగా సమాచారం. నియమ నిబంధనల ప్రకారం ఆఫ్ లోడింగ్ లో ప్రమాదం జరిగితే వెంటనే సింగరేణి అధికారులకు అక్కడ పనిచేస్తున్న సూపర్వైజర్ సిబ్బందికి తెలియజేసి ప్రమాదం వివరాలను మైనింగ్ ఇన్స్పెక్టర్ కి తెలియపరచాలి మరియు గుర్తింపు సంఘానికి సమాచారం అందించాలి. ప్రమాద భారిన పడిన కార్మికునికి సింగరేణి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ ఇప్పించాలి. అవసరం అయితే కార్పొరేట్ హాస్పిటల్ కి సింగరేణి యాజమాన్యం, దుర్గా కంపెనీ యాజమాన్యం రిఫర్ చేయాలికానీ దుర్గా కంపెనీ యాజమాన్యం ఇవేమీ లెక్క చేయకుండా దొంగ చాటుగా భద్రాచలం ప్రైవేటు హాస్పటల్లో ప్రమాదం బారిన పడిన కార్మికునికి ట్రీట్మెంట్ కై తరలించారుజ ఆ కార్మికునికి రెండు కాళ్లు విరిగినట్లుగా సమాచారం అందిందని తెలిపారు. ప్రైవేటు ఓబి కంపెనీలలో గతంలో అనేక ప్రమాదాలు జరిగినప్పుడు ఇవే పద్ధతులు అవలంబించారు. ఏఐటీయూసీగా సింగరేణి యాజమాన్యం వద్ద నిబంధనల ప్రకారం సింగరేణి అధికారులకు తెలియజేసి కంపెనీ హాస్పిటల్ లోనే చికిత్స అందజేయాలని తెలియజేశామని అన్నారు. ప్రమాదం బారిన పడిన కార్మికునికి తగిన వైద్యం అందక, గాయపడిన కార్మిక కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ఓబి కంపెనీలు తమ పద్ధతులు మార్చుకోవడం లేదని అన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే ఈ సంఘటనపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని లేనిచో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఆర్గానిక్ మేళాను ప్రారంభించిన మేయర్



**ప్రజాపక్షం/ఖమ్మం :** గ్రామ భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ మేళాను ఆదివారం ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. నగర పాలక సంస్థ పరిధిలోని సమీకృత మార్కెట్‌లో ఆర్గానిక్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి ఆదివారం ఆర్గానిక్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేంద్రియ పద్ధతిలో పండించినటువంటి ఆర్గానిక్ పంటల ఉత్పత్తులను స్టాల్స్‌లో ఉంచి విక్రయించడం జరుగుతుందన్నారు. విపరీతమైన రసాయనిక ఎరువుల వాడకం వల్ల వినియోగదారుల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని మేయర్ తెలిపారు. నగర ప్రజల ఆరోగ్య దృష్ట్యా సేంద్రియ ఉత్పత్తులను విక్రయించేందుకు ఏర్పాటు చేశామని భవిష్యత్తులో వినియోగం పెరిగితే మరి కొన్ని స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు, రైతు బంధు మాజీ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, కె. మాధవి, నరేంద్రస్వరూప్, బసవ పున్నయ్యపాల్గొన్నారు.

# నరసింహస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండల పరిధిలోని గార్లవొడ్డు గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కృతజ్ఞతలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నూతన సంవత్సర సందర్భంగా మొట్టమొదటిసారిగా పూలజు చేసిన ఆయన నియోజకవర్గ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులకు మంచి పంటలు పండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్రకుమార్, నాయకులు పాశం శ్రీనివాసరావు, భూక్యా లాలునాయక్, పటాన్ మజీద్‌ఖాన్, వీరునాయక్, లచ్చిరామ్‌నాయక్, చింతనబోయిన సీతారాములు, పేలప్రోలు వరశంకరప్రసాద్, నన్నేఖాన్, సాయి రోహిత్, పంతగాని నరేష్, శేఖర్ పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై మెరుపు దాడి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** పేకాట స్థావరంపై ఎస్ఐ ఈ రాజేష్ తన సిబ్బంది, టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి ఆదివారం పేకాట స్థావరంపై మెరుపు దాడి చేశారు. ఈవిషయంపై ఆయన మాట్లాడుతూ బూర్గంపాడు మండల పరిధిలోని చెరువు సింగారం గ్రామ శివారు సీతారామ ప్రాజెక్ట్ కాల్వ సమీపంలో గల అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మెరుపు దాడి చేసి పట్టుకోవడం జరిగిదన్నారు. పేకాట స్థావరంపై దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి నగదు రూ 18,050లతో పాటు మూడు ద్విచక్ర వాహనాలను, ఆరు సెల్ ఫోన్‌లను స్వాధీన పరచుకోవడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

# తపాల శాఖ స్కీమును సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/కామేపల్లి:** తపాల శాఖలో ఉన్న స్కీములను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపర్డెంట్ వి వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం కొమ్మినేపల్లి గ్రామంలో నిర్వహించిన తపాల శాఖ స్కీముల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన భారత తపాల శాఖలో 1,64,972 శాఖలు పని చేస్తున్నాయని వెల్లడించారు. ప్రపంచంలో అతిపెద్ద వ్యవస్థ అయినా తపాల శాఖలో మారుతున్న కాలానికి అనుగునంగా అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి అందరి మన్నలను పొందుతూ సేవలను అందిస్తుందని తెలిపారు. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్, రికారింగ్ డిపాజిట్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి అకౌంట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్, టైం డిపాజిట్, గ్రామీణ తపాల జీవిత భీమా, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వాహన భీమ లాంటి పలు రకాల స్కీములు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు స్థానిక పోస్ట్ ఆఫీస్‌లో సూపర్డెంట్ మొక్కను నాటారు. ఈకార్యక్రమంలో ఇన్స్పెక్టర్ పోస్టల్ గోపీనాథ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పోస్ట్ మాస్టర్ పమ్మి వెంకటేశ్వర్లు, ఎస్‌ఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**ప్రజాపక్షం/కామేపల్లి:** పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం వైభవంగా జరిగింది. ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 31 ఏళ్ల క్రింత 199394లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ముచ్చర్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి దశలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏయే వృత్తులలో స్థిరపడ్డారు, తమ జీవితాల్లో సాధించిన విజయాలను గురించి వేదికపై పంచుకున్నారు. సమ్మేళనానికి హాజరైన గురువులు జానకి రామయ్య, శర్మ, కిష్టాఫర్, రామారావు, మధుసూదన్ పాదాలకు నమస్కరించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికాలను అందజేశారు. సంపక్తి భోజనాలు చేశారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. తమ వంతు సహకారంగా పాఠశాలకు రూ పది హేను వేలు విలువైన బీరువాను అందజేయనున్నామన్నారు. పూర్వ విద్యార్థులు నాగబండి మనోహర్ బాబు, మల్లికార్జున్‌రావు, లింగం శ్రీనివాసరావు, కోల లక్ష్మ ణరావు, తదితరులు పాల్గొన్నారు.

# యోగలో మొదటి ప్రైజ్ సాధించిన పాల్వంచ వాసులు



**ప్రజాపక్షం/పాల్వంచ:** యోగ ప్రచారా సమితి తెలంగాణ హైదరాబాద్ వారిచే ఖమ్మం జిల్లా తనికెళ్ళలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగ కంపిటేషన్‌లో 3645 వయస్సు గ్రూప్‌లో మొదటి స్థానం సాధించిన రమాదేవి యం వెంకటేశ్వరరావు వయస్సు 60 మొదటి స్థానం, యం సోమేశ్వరి(యస్‌యస్‌వై) రెండవ బహుమతి అందుకున్నారు. పతంజలి యోగ కేటీపీయస్‌కు చెందిన పాల్వంచ వాసులు గెలుపొందటం స్ఫూర్తి దాయకమని, ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం, యోగ తప్పక అవసరమనీ, యోగ గురువులు పట్టాభి రామారావు, వెంకటేశ్వరరావు, హరి తదితరులు పేర్కొన్నారు.

# హంసవాహనం ట్రైయిల్ రన్ సక్సెస్





**ప్రజాపక్షం/భద్రాచలం :** ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా గోదావరి తీరంలో సిద్ధమైన హంసవాహనం ట్రైల్ రన్ సక్సెస్ అయ్యింది. ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 9న గోదావరి తీరంలో స్వామివారు విహరిస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా లాంచీని హంసవాహనంగా మార్చి తెప్పోత్సవం జరిపిస్తారు. ఇందులో భాగంగా ఆదివారం ఆ హంస వాహనాన్ని దేవస్థానం ఇఓ ఎల్ రమాదేవితో పాటు ఆర్‌డిఓ దామోదర్ రావు, ఇరిగేషన్, గ్రామపంచాయితీ అధికారులు ట్రైల్ రన్ వేశారు. నదిలో నీరు సరిపడా ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం లేదని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. దీంతో సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గోదావరి తీరంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద విద్యుత్ దీపాల కాంతులు నదీ తీరానికి అందాన్ని తెచ్చిపెట్టాయి. విద్యుత్ దీపాల కాంతులు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆ ప్రదేశంలో జరుగుతున్న విడిది. విహార పనులను పరిశీలించిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ తెప్పోత్సవం, ముక్కోటి ఉత్తర ద్వార దర్శనానికి ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులు మెచ్చేలా సౌకర్యాలు, ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం, రెవెన్యూ, ఇరిగేషన్, గ్రామ పంచాయితీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు కావాలంటూ విద్యార్థుల ఆందోళన



## పాఠశాలను సందర్శించిన డిఈవో సోమశేఖరశర్మ



**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఉపాధ్యాయులు కావాలంటూ స్థానిక కస్తూరిబా పాఠశాల విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆందోళన నిర్వహించారు. కస్తూరిబా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ పాఠశాలను వదిలి గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో విద్యార్థినిలకు పాఠాలు జరగడం లేదని, మా టీచర్లు మాకు కావాలంటూ బాలికలంతా కలిసిఆందోళనకు దిగారు. దీంతో విషయం తెలుసుకున్న డిఈవో సోమశేఖరశర్మ పాఠశాలను సందర్శించారు. మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాస్, ఎస్‌వో లావణ్యతో మాట్లాడి విషయమంతా తెలుసుకున్నారు. అనంతరం బాలికలతో మాట్లాడి బోధనకి అంతరాయం కలగకుండా ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి బాలికలకు క్లాసులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బాలికలతో మాట్లాడారు. తరగతి గదిలోకి వెళ్లి సిలబస్ ఎంత వరకు జరిగింది ఏమిటని ఆరా తీశారు. బాలికలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఎస్‌వోకు సూచించారు. అనంతరం బాలికలతో కలిసి భోజనం చేశారు.

# ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం

## చేగొమ్మ బ్రిడ్జి మూలమలుపులో నిత్యం ప్రమాదాలు మరణాలు





**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలం లోని చేగొమ్మ గ్రామం వద్ద ఆర్అండ్‌బి రోడ్డుపై ఏర్పాటుచేసిన బ్రిడ్జి మూలమలుపు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదాలకు మరణాలకు ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతుందని ప్రజలు చెబుతున్నారు. వివరాల్లో కొస్తే 2017 .18 సంవత్సరంలో అప్పటి ఆర్అండ్‌బి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేట ఖమ్మం క్రాస్ రోడ్ నుండి చేగొమ్మ వరకు డబల్ రోడ్డు విస్తరణలో భాగంగా పాత బ్రిడ్జిని కూల్చివేసి కొత్తగా బ్రిడ్జిని నిర్మించారు. గుత్తేదారు నిర్లక్ష్యం నిర్లక్ష్యం అధికారుల అలసత్వం ఈ బ్రిడ్జి నిర్మాణం మూలమలుపులో గతంలో ఉన్న దాని కంటే భిన్నంగా ఎత్తులో నిర్మించినట్లు గుత్తేదారు ఈ బ్రిడ్జిని నిర్లక్ష్యంగా నిర్మించినట్లు ఇంకా దానికి ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు కానీ మూలమలుపులో స్తంభాలు కానీ తదితర జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో గుత్తేదార నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు ముక్తకంఠంతో ఈ మరణాలే సాక్ష్యంగా అంటూ ఆరోపిస్తున్నారు. ఆర్అండ్‌బి అధికారులు కూడా మొదటి నుండి పట్టింపు లేకుండా అలసత్వం వహించడం వల్లనే ఈ ప్రమాదాలకు మరో కారణం అని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇటీవల కాలంలో బైకు కారు ఇంకా ట్రాక్టర్లు ప్రమాదాలకు గురై సుమారు 30 మందికి పైగా గాయపడినట్టు స్థానిక ప్రజలు చెబుతున్నారు. గత మూడు నెలల క్రితము ఓ వ్యక్తి మూలమలుపు అర్థం కాక బైక్ తో పాటు బ్రిడ్జి కింద పడిపోయి మరణించ గా అది మర్చిపోకముందే 2024 డిసెంబర్ 31 రాత్రి మండలంలోని పెరికిసింగార గ్రామానికి చెందిన షేక్ పాషా అనే యువకుడు అదే బ్రిడ్జి మూలమలుపులో బైక్ అదుపుతప్పి మరణించడం తీవ్రమైన విషాద ఘటనగా ప్రజలు నూతన సంవత్సరం రోజు తమ విచారణ వ్యక్తం చేశారు. ఇంకా రైతులు స్కూల్ పిల్లలు ఈ బ్రిడ్జి మూలమలుపు నుండి రావడానికి కొన్ని సమయాలలో ఏం జరుగుతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆర్అండ్‌బి రోడ్డుకు ప్రభుత్వం ప్రజా ప్రజలకు సురక్షితమైన ప్రయాణం కోసం కోట్ల రూపాయలు హెచ్చించిన చివరికి ప్రాణాలు పోవటం ఏమిటి అని స్థానిక ప్రజల్లో తీవ్రమైన చర్చ జరుగుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు యుద్ధ ప్రాతిపదిక మీద బ్రిడ్జి మూలమలుపులో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను మరణాలను నివారించాలని చేగొమ్మ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పరుశురామ అవతారంలో రామయ్య



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామివారి ఆలయం ఆధ్వర్యంలో జరుగుతున్న ముక్కోటి అధ్యనోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారు పరుశురామ అవతారంలో భక్తులకు దర్శమిచ్చారు. స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేక పూజలు చేసి పల్లకీలో మిథిలా స్టేడియం వేదిక వద్దకు మేళతాళాల నడుమ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భక్తులు చేసిన రామనామస్మరణతో పరిసర ప్రాంతాల్లో భక్తిభావం తొనికిసలాడింది. పరుశురామ రూపంలో ఉన్న స్వామిని దర్శించుకోవడం వల్ల సకల భయాలు,బాధలు, అరిష్టాలు తొలగిపోతాయని భక్తుల అపార నమ్మకం. సాయంత్రం రాజవీధిలో తిరువీధి సేవ నిర్వహించారు.

# గురుకుల పాఠశాల తనిఖీ



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని ఆదివారం గురుకులంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి మెనూ అమలవుతున్న తీరును పాఠశాల ఆవరణ పరిశుభ్రతను పరిశీలించి విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. అనంతరం వారికి సలహాలు సూచనలు చేశారు. పరీక్షకాలం సమీపించినందున ఉత్తమ ఫలితాలకు విద్యార్థులు కృషి చేయాలని ఆమె విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కనకదుర్గ, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని స్ఫూర్తి ఫౌండేషన్ వారి సహకారంతో పేద విద్యార్థికి రూ 42,500 విలువచేసే లాప్‌టాప్ ను స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు చేతుల మీదుగా అందజేశారు. పేద విద్యార్థులు బీటెక్ కోర్సులు కు చదువు భారం ఆర్థిక భారం కావడంతో ఆ విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. ఈ చెక్కును దామల అమూల్య అరవింద్ తల్లి వెంకటరమణకు అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగరవాసులు స్ఫూర్తి ఫౌండేషన్ వారిని అభినందించారు.

# నల్లపురెడ్డి వీరభద్రారెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాలేరు శతకము కావ్య గానం రచయిత నల్లపురెడ్డి వీరభద్రారెడ్డికి ఘన సన్మానం చేశారు. పాలేరు గురించి అభివృద్ధి పాలేరు చెరువు రైతులు దాని గురించి పుస్తకంలో వివరించడం జరిగింది. దానిని పురస్కరించుకొని వైరాలో పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా పమ్మి తిరుమలరావు మాట్లాడుతూ పాలేరు లాగానే వైరా ఖమ్మం వాటి చరిత్రలు వ్రాయాలని కోరారు. అనంతరం నల్లపురెడ్డి వీరభద్రారెడ్డిని పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, మురళిరెడ్డి, వెంకట్, శ్రీను, నాగేందర్, వెంకటేశ్వర్లు, కృష్ణరాజు, వెంకటనవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి మాస్టర్ కన్నుమూత



**ప్రజాపక్షం/భద్రాచలం :** గత 35 సం.లుగా భద్రాచలం ఏజెన్సీ కూచిపూడి నృత్యం మాస్టర్‌గా ఎందరినో తీర్చిదిద్దిన మాస్టర్ ఉప్పులూరి వరలక్ష్మీ మృతి కన్నుమూశారు. కూచిపూడి కళాకారిణిగా మొదలైన ఆమె ప్రయాణం మాస్టర్ స్థాయికి ఎదిగి ఎందరినో శిష్యులుగా తీర్చిద్దిద్దారు. ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల్లో అనేక చోట్ల ప్రదర్శనలు ఇచ్చిన ఆమె శిష్య బృంధం ఎన్నో బహుమతులు సాధించి పేరు గడించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో కూచిపూడి నాట్య గురువులుగా ఉన్న వారు వరలక్ష్మీ వద్ద శిష్యరికం చేసినవారే. అలాంటి గొప్ప కళాతపస్వి మృతి చెందడం పట్ల ఆమె శిష్యులతో పాటు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, నాట్యాభిమానులు సంతాపాన్ని తెలుపుతూ కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు.

# టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంగళరావు




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నేలకొండపల్లి మండలం లోని అమ్మగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వెంగళరావు ఎన్నికయ్యారు. వెంగళరావు గతంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శి గా పని చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యల పై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. తన పై సంఘం నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందున్న సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. సంఘం బలోపేతం కోసం శక్తి వంచన తేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ను పలువురు ఉపాధ్యాయులు అభినందించి ఘనంగా సన్మానించారు.

# ముఖ్యమంత్రి, మంత్రులకు కూనంనేని కృతజ్ఞతలు

- రాజధానిలో వరుస భేటిలో ఎంఎల్‌ఏ బిజీబిజీ
- కార్పొరేషన్, విమానాశ్రయ ఏర్పాటు నా చిరకాల వాంఛ
- కూనంనేని







**ప్రజాపక్షం/భద్రాచలం :** కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయితీలను కలిపి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుండి ప్రకటన వెలువడటంతో అందుకు కృషి చేసిన కొత్తగూడెం ఎంఎల్‌ఏ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లుభట్టి విక్రమార్కకు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటిన హైద రాబాద్ వెళ్లిన ఆయన ముఖ్యమంత్రి, మంత్రులతో వరుస భేటీ అయ్యారు. వారిని కలుసుకుని పుష్పగుచ్ఛాలను అందించి షాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్త గూడెం ప్రాంత అభివృద్ధి కార్పోరేషన్ వల్లే సాధ్యమని గుర్తించి ఏడాది కాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పోరేషన్ సాధించడం జరిగిందన్నారు. ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. కార్పోరేషన్ ఏర్పా టుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు కూడా కూనం నేని కృతజ్ఞతలు చెప్పారు.

**త్వరలో విమానాశ్రయం...**

నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం కూడా ఏర్పాటు కానుం దని, ఇందులో భాగంగా విమానాశ్రయం స్థల సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టు అథారిటీకి రూ.38 లక్షలు మంజూరు చేసి నట్లు చెప్పారు. ఎయిర్ పోర్టుపై ప్రత్యేక దృష్టి సారించామని, అనతి కాలంలో ఎయిర్ పోర్టు ఏర్పడబోతోందని తెలిపారు. నియోజకవర్గాభి వృద్ధికి అహర్నిశలు శ్రమిస్తామని, ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేసేది లేదన్నారు. అనునిత్యం శ్రమించి ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు.

# కూనంనేని చిత్ర పటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను కలిపి కార్పోరేషన్‌గా ఏర్పాటు చేయించినందుకు కృతజ్ఞతగా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చిత్ర పటానికి కొత్తగూడెంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా 22వ వార్డు సిపిఐ నాయకులు యాకూబ్ పాషా మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు లేకపోవడం దిన దిన ప్రవర్ధమానమై ఓ పారిశ్రామిక పట్టణంగా, సింగరేణి కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను కలుపుతూ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయించడం కూనంనేని వల్లే సాధ్యమైందన్నారు. కూనంనేని ఏడాది కాలంగా పట్టుబట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ఒప్పించి సాధించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ 22వ వార్డు కార్యదర్శి ఎండి ఇర్ఫాన్‌అలీ, కో ఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, షమీమ్, అజ్జు, అక్రంపాషా, అబ్దుల్ సలాం, మురాద్‌బాయ్, జహీర్, సబుదర్, ఎ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన రిజిస్ట్రార్‌గా జాస్తి రవికుమార్




**ప్రజాపక్షం/కొణిజర్ల :** కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గోపవరం గ్రామానికి చెందిన జాస్తి రవికుమార్ నియమితులయ్యారు. ఉస్మా నియా యూనివర్సిటీ కామర్స్ ప్రొఫెసర్ డైరెక్టర్ ఆఫ్ డిస్ట్రిక్ట్ పోస్టు గ్రాడ్యుయేట్స్ కాలేజెస్‌గా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ ఈనెల నాలుగున శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టారు. జాస్తి పురుషోత్తం, నాగరత్నం కుమారుడైన రవికుమార్ సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రాథమిక, ఉన్నత విద్యను కొణిజర్లలో ఇంటర్, డిగ్రీని ఖమ్మంలో పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి యంకాం, యంబిఏ, పిహెచ్‌డి పూర్తి చేసి అదే యూనివర్సిటీలో కామర్స్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు చేపట్టా రు. కళాశాల ప్రిన్సిపాల్‌గా పరీక్షల విభాగం అడిషనల్ కంట్రోలర్‌గా పనిచేశారు. కేరళ యూని వర్సిటీలో ప్రొఫెసర్‌గా దూర విద్య జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. 24 ఏళ్ల పాటు వివిధ హోదాలలో విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన రవి కుమార్ 40కు పైగా పరిశోధన పత్రా లు సమర్పించారు. ఏడు పుస్తకాలు రాశారు. పది అంతర్జాతీయ, 45 జాతీయ సెమినార్లలో వక్త గా పాల్గొన్నారు. ప్రస్తుతం ఆయన వద్ద అనేక మంది శిక్షణ పొందుతున్నారు. రవికుమార్ శాత వాహన వైస్ ఛాన్సలర్ ఉమేష్‌కుమార్ చేతుల మీదుగా రిజిస్ట్రార్ బాధ్యతను స్వీకరించారు. కుటుంబ విషయానికి వస్తే రవికుమార్ భార్య ఇందు గృహిణి కాగా ఆయనకు ఇద్దరు కుమా ర్తెలు ఉన్నారు. రవికుమార్ రిజిస్ట్రార్‌గా నియమితులైన సందర్భంగా మిత్రులు రాయల నర్సిం హారావు, కె. ఉమాశంకర్‌రావు, సూరంపల్లి రామారావు తదితరులు అభినందనలు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధే కూనంనేని ఎజెండా

- కార్పోరేషన్ ఏర్పాటుపై ఆయన కృషిని అభినందించాల్సిందే
- ఇక అభివృద్ధిపై అడుగులేద్దాం : ముత్యాల విశ్వనాధం
- సిపిఐ ఆధ్వర్యంలో కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం




**ప్రజాపక్షం/భద్రాచలం :** నియోజకవర్గ అభివృద్ధే కూనంనేని ఎజెండా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం అన్నారు. కొత్త గూడెం, పాల్వంచ, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయితీలను కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేయడంపై సిపిఐ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. కార్పోరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం పాల్వచం పట్టణంలో సంబురాలు జరి పారు. ఈ సందర్భంగా కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కేంద్రంగా చేసుకుని కార్పోరేషన్ ఏర్పాటు చేయడం అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. పట్టుపట్టి మరీ కార్పోరేషన్ సాధించిన కూనంనేనికి అభినందనలు తెలి పారు. కార్పోరేషన్, విమానాశ్రయం కూనంనేని కల అని, ఏడాది కాలంగా పట్టుపట్టి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, ప్రజా సంఘాల నాయకులు అన్నారపు వెంకటే శ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు, మన్నె వెంకన్న, ఎస్‌ఏ రెహమాన్, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, జకరయ్య, కోటి నాగేశ్వ రరావు, బివి సత్యనారాయణ, కరీం, కృష్ణ, ఆదినారాయణ, బిల్ల రంగయ్య, ఎస్‌కే లాల్‌పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్‌కు ఘనసన్మానం

కేక్ కట్ చేసి శాల్వ కప్పి సత్కరించిన కాంగ్రెస్ యూత్ సభ్యులు



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను యువజన కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ ఎదుగుదలకు అన్ని నిత్యం కృషి చేస్తానని మండల యువజన కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల వెంకట్ అన్నారు. తిరుమలాయపాలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గా పిండిప్రోలు గ్రామానికి చెందిన దూదిమెట్ల వెంకట్ యువజన ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా మేకల తండా గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా కేక్ కట్ చేసి సాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా దూదిమట్ల వెంకట్ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు దయాకర్ రెడ్డి ఆశీస్సులతో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా పత్రికల ద్వారా ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, శ్రీకాంత్, రాజ్‌కుమార్, సుమన్, రాందాస్, అనిల్, గణేష్, వీరు, అభి, గణేష్, భద్రు, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తనికెళ్ల ఉన్నత పాఠశాలలో యోగా పోటీలు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** తెలంగాణ యోగా ప్రచార సమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో తనికెళ్ల ఉన్నత పాఠశాలలో రెండు జిల్లాల స్థాయి యోగా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కొణిజర్ల ఎంఈవో అబ్రహం ప్రారంభించారు. రెండు జిల్లాల నుంచి అనేక మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న వారిలో ఎనిమిది నుంచి 61 ఏళ్ల వయస్సు వారు ఉండడం గమనార్హం. ఈ పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు లేడిపోయిన గోపాలరావు, నిర్వాహకులు ఝాన్సీ, లక్ష్మి, శ్రీనివాస్, యోగా సమితి బాధ్యులు ప్రసాద్, ఎస్‌పాల్, పాపిరెడ్డి, యోగా గురువులు సత్యనారాయణ, కోదండరాం, సరిత, పద్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి స్థానాలను భర్తీ చేయాలి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామ పంచాయితీ కార్యదర్శుల సాధారణ బదిలీలలో ఏర్పడ్డ ఖాళీల వల్ల ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోందని బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు అన్నారు. ఖాళీగా ఉన్న కార్యదర్శి స్థానాలను రెగ్యులర్ ఉద్యోగులతో భర్తీ చేయకుండా సమీప పంచాయితీ కార్యదర్శులతో తాత్కాలిక ఏర్పాటు చేయడం వల్ల ఆయా పంచాతీల కు వారు అందు బాటు లో లేకపోవడం వల్ల ఆయా ప్రాంతాలలో అభివృద్ధి కుంటుపడిం దని వారన్నారు. తక్షణమే ఖాళీలను భర్తీ చేయక పోతే బహుజన్ సమాజ్ పార్టీ ప్రజలను కలుపుకుని ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

## 12న ఉమ్మడి జిల్లా స్థాయి గ్రాండ్ టెస్ట్

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండల కేంద్రమైన జూలూరుపాడులో పాపకొల్లు రోడ్డులో గల సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ (కేపి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్ గా సాయి ఎక్సలెంట్ స్కూల్ పని చేస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయ గురుకులం లో సీట్లు సాధిస్తున్న సాయి ఎక్సలెంట్ స్కూల్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 20232024 సంవత్సరంలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష రాయబోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుటకు ఈ నవోదయ టాలెంట్ మోడల్ పరీక్షను జూలూరుపాడు సాయి ఎక్సలెంట్ స్కూల్ నవోదయ కోచింగ్ వారు ఈ నెల 07012024 (ఆదివారం) ఉదయం 10:00 గం లకు జూలూరుపాడు సాయి ఎక్సలెంట్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని 5వ తరగతి చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్, ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు కన్సలేషన్ బహుమతులు ఉంటాయని తెలిపారు. నవోదయ మోడల్ టాలెంట్ పరీక్ష రాయబోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను సాయి ఎక్సలెంట్ స్కూల్ నందు నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలకు సాయి ఎక్సలెంట్ స్కూల్ జూలూరుపాడు, సెల్: 9441700094ను సంప్రదించాలని ఆయన కోరారు.

## మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** వికాస్ తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో మొగరలగుప్ప గ్రామంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, గ్రామ ప్రజలు దుప్పట్లు, చీరలు, యువకులకు రెండు వాలీ బాల్, నెట్‌లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమాన్ని వికాస్ తరంగిణి సంస్థ డైరెక్టర్ రమాదేవి, మృదుల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ జెడ్‌పిటిసి బత్తుల అంజి, సిపిఐ ఎం మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, ములకలపల్లి మండల ఎస్ఐ కిన్నెర రాజశేఖర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఈర్ల రామ్మోహన్, మొగరాలగుప్ప పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప భవాని, సీతయ్యగూడెం పంచాయితీ కారం సుధీర్, లగడపాటి రమేష్, వడ్డే సతీష్, రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముకామామిడి ఎంపిటిసి తాటి తులసి, సురభి రాజేష్, గుంట్రు సాయి, సెనగపటి రవి, తమ్మిసెట్టి శ్రీను, ఆనంతుల సత్యనారాయణ, కొప్పుల రాంబాబు, మడకం శ్రీను, గ్రామ పెద్దలు కొర్సా పాపారావు, కిసరి వెంకటేశ్వర్లు, కిసరీ రాములు, కిసరీ బాబురావు, కీసర వెంకట్రావ్, కీసరి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు పదవి విరమణ అనంతరం ప్రజా సేవ చేయాలి : కొత్వాల



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** ఉద్యోగులు తమ పదవి విరమణ అనంతరం ప్రజాసేవ చేయాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ ఛైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో కొత్వాల మాట్లాడుతూ గుర్రం వెంకటరత్నం కేటీపీఎస్‌లో అంచెలంచెలుగా ఎదిగి ఫోర్‌మెన్‌గా, ఉత్తమ కార్మిక నేతగా గుర్తించబడ్డారన్నారు. కార్మికుల సమస్యల పట్ల ఆయన చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కందుకూరి రాము, కాపా శ్రీను, చిన్న పండు, పైడిపల్లి మనోహర్, కార్మిక నాయకులు చారుగుండ్ల రమేష్, తోట కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రఘురాంరెడ్డికి కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/వైరా:** వైరాకి చెందిన టెలిఫోన్‌అడ్వైజర్ కమిటీ మెంబర్ మచ్చా రామారావు ఆదివారం ఖమ్మంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాంరెడ్డిని తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో కలిసి అందించి కృతజ్ఞతలు తెఇపారు. ఈ సందర్భంగా మచ్చా రామారావు మాట్లాడుతూ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమించినందుకు ఎంపి రఘురామిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ చైర్మన్‌సూతకాని జైపాల్, కాంగ్రెస్ నాయకులు ఫణితి సైదులు, పోలా శ్రీనివాసరావు, దార్న రాజశేఖర్, రేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ, రంగా నరేష్ , నాయుడు తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం.. సామాన్యులకు వరం..!

**-రేషన్ దందా ఇక నుంచి చెక్**
**-రేషన్‌కార్డుల జారీ పట్ల ప్రకటన**





**ప్రజాపక్షం–నేలకొండపల్లి :** బియ్యం ధరలతో విలవిలాడుదుతున్న సామాన్యులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది...సన్న బియ్యం తో పాటు...కొత్తగా రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించటంతో ప్రజలలో సంతోషం వ్యక్తమవుతుంది. జిల్లా ప్రజానీకంకు ఊరట కలగనుంది. నిత్యవసర ధరలు పెరగటంతో సామాన్యులకు బతుకు గడవటం కష్టమవుతుంది...రెండేళ్ల కిందట మార్కెట్ లో కనీసం రూ.40 పైన ,సన్న బియ్యం కనీసం రూ.60 చేరింది. పేద, మధ్యతరగతి ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొంది. చాలా మంది చౌకధరల దుకాణం పంపిణీ చేసే దొడ్డు రకాలను వ్యాపారులకు విక్రయించి అధిక ధరలు వెచ్చించి బహిరంగ మార్కెట్ లో సన్న రకాలను కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయం వారికి మేలు చేసేలా ఉంది.

**ఒక్కొక్కరికి 6 కిలోలు....**

ప్రభుత్వం ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలకు ,పాఠశాలలకు , వసతి గృహాలకు సన్న బియ్యం ను అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కో లబ్ధిదారుడు కి కేంద్రం 5 కిలోలు రాష్ట్ర సర్కార్ కిలో కలిపి ఉచితంగా అందించారు. దొడ్డు రకం వాటిని మధ్య తరగతి ప్రజలు తినటానికి ఇష్టపడటం లేదు. నిరుపేదలు మాత్రమే వినియోగిస్తున్నారు. తినని వారు రేషన్ దందా చేసే వ్యాపారులకు కిలో కు రూ. 10 చొప్పున విక్రయిస్తున్నారు. దందా చేసే వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు లిక్కర్ తయారీ కి, కోళ్ల దాణా కు విక్రయిస్తూ..సొమ్ము చేసుకుంటున్నారు.

**నాణ్యత లేకుంటే...ప్రయోజనం సున్నా...**

వసతి గృహాలలో భోజనం నాణ్యత లేదంటూ విమర్శలు వస్తున్నాయి. వాటిలో కలపాల్సిన ఫోషక విలువలు సరైన మోతాదులో కలపటంలేదని తెలిసింది. ఇది పక్కాగా జరగాలి. గత ప్రభుత్వం హాయంలో పంపిణీ చేసిన సన్న బియ్యం అనుభవాలు చూస్తే నాణ్యత పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరముంది. కొన్ని చోట్ల నూకలు, తౌడు రావటంతో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని సార్లు నాణ్యత లేకపోవటంతో లబ్ధిదారులు తినటానికి ఆసక్తి చూపటం లేదు. నాణ్యతగా పంపిణీ చేసిన ప్రాంతాలలో అధికమంది వాడుకుంటున్నారు. అంతే కాకుండా ఈనెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించటంతో అనేక మంది సంతోషం ను వ్యక్తం చేస్తున్నారు.

**రేషన్ దందా కు చెక్....**

దళారులు వ్యాపారులు చేసే రేషన్ బియ్యం దందా కు ప్రభుత్వ నిర్ణయం తో చెక్ పడే అవకాశం ఉంది. ఇక పై ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే సన్న బియ్యం ను విక్రయించటానికి లబ్ధిదారులు ఇష్టపడరు. గత ప్రభుత్వం హాయంలో కొన్ని ప్రాంతాలలో సన్న బియ్యం పంపిణీ చేయగా లబ్ధిదారులు వాటిని విక్రయించకుండా వండుకుని తిన్నారు. దళారుల వ్యాపారానికి కొన్నాళ్లు గండిపడింది. అదే పునారావృతందని అధికారులు భావిస్తున్నారు.

### హస్తకళ కార్పొరేషన్ చైర్మన్

## నాయుడు సత్యనారాయణకు ఘన స్వాగతం

**-కోలాట బృందాలు, నృత్యాలతో కోలాహలంగా మారిన వైరా**
**-స్వాగతం పలికిన వనమా విశ్వేశ్వరరావు, వైరా మిత్రమండలి**





**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్ర హస్తకళ చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయుడు సత్యనారాయణ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి వైరాలో వనమా విశ్వేశ్వరరావు, వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో చేపట్టిన సన్మాన కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌లు స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం వద్ద వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి బయల్దేరిన ఓపెన్ టాప్ జీపులో నాయుడు సత్యనారాయణ ప్రజలకు అభివాదం చేశారరు. అక్కడ నుంచి కోలాట బృందాలతో, నృత్యాలతో డప్పు వాయిద్యాలతో ర్యాలీగా బాణసంచా కాలుస్తూ స్థానిక రింగు రోడ్డు మీదుగా వాసవి కళ్యాణ మండపానికి ర్యాలీ చేరుకుంది. ఈ కార్యక్రమంలో కొప్పురావూరి వెంకటకృష్ణ, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి కిరణ్‌కుమార్, యండ్రపుడి శివశంకర్, వజినేపల్లి చక్రవర్తి, కిషోర్, నూకల ప్రసాద్, నూకల వాఉ, కొప్పురావూరి శబరినాధ్, కొణతాలపల్లి సుబ్బారావు, కొల్లా రాంబాబు, లగడపాటి బోస్, రంగా రమేష్, పెనుగొండ రామారావు, రంగా జనార్ధన్‌రావు, మిట్టప్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండల పరిధిలో గల సామ్య తండా గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి 21 మెట్ల గుడి దేవస్థానంకు ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామస్తులు 21 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఆలయ ఛైర్మన్‌గా ధారావత్ కళ్యాణ్, గౌరవ అధ్యక్షులుగా భూక్య సక్రియ, వైస్ ఛైర్మన్‌గా లావుడియా నాగేష్, కోశాధికారిగా గుగులోత్ రాంబాబు(టీచర్)లను ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా గుగులోతు రాజేష్, కిరణ్, మోతిలాల్ గాంధీ, సంతోష్, గాంధీ, రమేష్, వాంకుడోత్ బస్సీలాల్, రాంబాబు, మహేష్, సక్ర, అశోక్, లకావత్ బస్సీలాల్, నునావత్ నాగేష్, అజ్మీరా రవి, ఇస్లావత్ హీరలాల్, భూక్యా శ్రీనులను ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులు గుడి అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని, ఆలయ అభివృద్ధిని మరింత బలోపేతం చేసి ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎలాంటి అవకతవకలకు దోహదపడకుండా గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి మీ వంతు కృషి అవసరమని తెలుపుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తోట రామయ్య జీవితం ఆదర్శం

**- సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు**
**- ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహావిష్కరణ**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** కడవరకు కమ్యూనిస్టుగానే కొనసాగిన తోట రామయ్య జీవితం ఆదర్శనీయమైనదని, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో ప్రథమ వర్ధంతి సంస్మరణ సభను నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన కుమారులు ఏర్పాటు చేసిన రామయ్య విగ్రహాన్ని జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ...చింతపల్లిలో సిపిఐ పార్టీ బలోపేతానికి రామయ్య చేసిన కృషిని కొనయాడారు. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధి అనే పేరు కన్నా కమ్యూనిస్టు నేత అనే గౌరవం ఎంతో గొప్పదన్నారు. అటువంటి గౌరవం పేదల పక్షాన పోరాడినప్పుడు, ప్రజలలో నుంచి దక్కుతుందన్నారు. అలాగే కమ్యూనిస్టుగా కొనసాగుతూ మృతి చెందిన తర్వాత ఎర్రజెండా కప్పుకునే ఘట్ట అజరామరమైన క్షణంగా పేర్కొన్నారు. నేటి యువత ప్రజా పోరాటాలకు నడుం బిగించడంతో పాటు రామయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి, మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, యడ్లపల్లి శంకరయ్య, పగిళ్ల వీరభద్రం, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, పాలేరునియోజకవర్గ నాయకులు వెంపటి సురేందర్, పాల్తీ్య శ్రీను, బానోత్ రామ్మూర్తి, గ్రామ నాయకులు చాపల శ్రీనివాసరావు, తోట రామయ్య కుమారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సారపాక ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాక గ్రామంలోని మసీద్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్ అధ్యక్షతన సారపాక ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్‌ను ముఖ్యఅతిథిగా ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లుని శాలువతో సత్కరించారు. అనంతరం రెండు టీం సభ్యులను పరిచయాలు చేసుకొని ఇరుజట్ల సమక్షంలో టాస్ వేసి రెండు టీం కెప్టెన్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం ఎంఎల్ఏ పాయం బ్యాటింగ్ చుసి టోర్నమెంట్‌ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంత గొప్పగా టోర్నమెంట్‌ను నిర్వహించిన ఇంగువ రమేష్‌ని, రహీంని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని, రాష్ట్రంలో అన్ని గ్రామాలలో క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని క్రీడాకారులకు అన్ని విధాలుగా నా సహకారం అందిస్తానని తెలిపారు. క్రికెట్ పోటీలకు ప్రైజ్‌లు స్పాన్సర్ చేసిన పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిని, కిషోర్‌ని అభినందించారు. క్రీడాకారులు అందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులకి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈకార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ హస్తకళ కార్పొరేషన్ చైర్మన్

## నాయుడు సత్యనారాయణకు ఘన సన్మానం

**-రాజకీయాలకు అతీతంగా పాల్గొన్న నాయకులు**
**-నాయుడు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులకు సన్మానం**







**ప్రజాపక్షం/వైరా:** వైరాలో వాసవి కళ్యాణ మండపం నందు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు అధ్యక్షతన వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా వరా వాసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయుడు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులను ఘనంగా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నాయుడు సత్యనారాయణతో నాకు నా కుటుంబానికి 1975 నుండి పరిచయం ఉందని మేమంతా ఒక కుటుంబ సభ్యుల్లా ఉంటామని సత్యనారాయణకు కార్పొరేషన్ పదవి కేటాయించిన అప్పుడు నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని అదేవిధంగా ఆయన మిత్రులు అందరం వైరాలో అనుకొని ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాయుడు సత్యనారాయణ 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా పని చేస్తూ సామాన్య కార్యకర్తల పార్టీలోనే ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, అలాంటి వ్యక్తికి పదవి రావడం వైరా వస్తువులుగా ఈ ప్రాంతప్రజలుగా మాకు ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో నాయుడు సత్యనారాయణ మరెన్నో పదవులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణరాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రారాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, నూతి సత్యనారాయణ, ధూలిపాళ్ళ నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, బొంతు రాంబాబు, కాపా మురళీకృష్ణ, నాయుడు వరుణ్, శీలం వెంకటనర్సిరెడ్డి, పొదిలి హరినాథ్, దాసరి దానియేలు, మచ్చా బుజ్జి, నూకల వాఉ, మిట్టపల్లి కిరణ్‌కుమార్, దార్న రాజశేఖర్, బోళ్ళ గంగారావు, శంకర్, వజినేపల్లి చక్రవర్తి, మిట్టపల్లి విజయ్, నూకల అన్నపూర్ణ, బొగ్గవరపు సునీత, గజ్జల మాణిక్యమ్మ, వనమా మణికుమారి, రాయల అన్నపూర్ణ, కొదుమూరు భాగ్యలక్ష్మి , రంగా వాసవి, వజినేపల్లి సునీత, మిట్టపల్లి పద్మజ, ఆయల రోజా, రాయల లలిత, తడికమళ్ళ శ్రీదేవి, గుర్రం అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసిన విజయ్‌గాంధీ



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్‌ని నల్లొండ నాగార్జున సాగర్ వేదికగా మాజీ జెడ్‌పిటిసి బట్టా విజయ్‌గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా నాయకులు లకావత్ రాములు డిమాండ్ చేశారు. సింగరేణి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం హనుమకొండలో మేము చేపట్టిన నిరసన దీక్షకు పీసీసీ అధ్యక్షుని హోదాలో మీరు హాజరై మాకు మద్దతు తెలిపారని అన్నారు. సుమారు 19వేల సమగ్ర శిక్ష కుటుంబాలు మీ నాయకత్వాన్ని బలపరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మనసా, వాచా, కర్మణా నమ్మి బలంగా పని చేశారని, ప్రజల ఆశీర్వాదంతో సమగ్ర కుటుంబాల సహకారంతో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిందని, మేమంతా సంతోషపడ్డామన్నారు.

## రాములు కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఇటీవల మరణించిన సీఐటీయూ సీనియర్ నాయకులు కోయిల రాములు కుటుంబానికి సిపిఎం మాదారం శాఖ, మండల కమిటీ ఆధ్వర్యంలో బియ్యం, ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా వారి కుమారుడు కోయిల మధుకు అందించి, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, సీనియర్ నాయకులు తుమ్మోజు రామ్మూర్తి, మండల కమిటీ సభ్యులు గుర్రం వెంకన్న, పొట్లకాయల రమేష్, బాగా వెంకట అప్పారావు, కావేటి రాములు, గుంపెనపల్లి నరసింహారావు, పాపినేని నాగేశ్వరరావు, కంచం కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో పాల్గొన్న మెచ్చా



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలోని గంగారం మాజీ సర్పంచ్ శేషా లక్ష్మీ మేనకోడలు మడకం నాగరాజు, స్వప్న దంపతుల కుమార్తెల ఓణీల వేడుకలో అశ్వారావుపేట మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఉన్న వారితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంజా నాగమణి, రాంబాబు, ప్రసాద్, మండల యువజన విభాగం అధ్యక్షులు తాటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌కి చెందిన పెరుమాళ్ళ నాగరత్నమ్మ గుండెపోటుతో మృతి చెందారు. ఆమె నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధికి నేత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్, డాక్టర్‌పెరుమాళ్ళ కృష్ణమూర్తి, రంగా సత్యనారాయణ, రంగా సింహాద్రి, చెరుకూరు శ్రీనివాసరావు, ఆప్తాలమిక్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దూర విద్య కేంద్రం సందర్శన



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ దూర విద్యా కేంద్రాన్ని ఆదివారం స్టేట్‌కోఆర్డినేటర్ ఆర్.జ్యోతి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పాపారావు సందర్శించి విద్యార్థులకు తగిన సూచనలను ఇచ్చారు. చదువు మానేసిన వారి కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇది రెగ్యులర్ ఇంటర్‌తో సమానం అని, పై చదువులకు వెళ్లడానికి ఉద్యోగాల్లో ప్రమోషన్లకి ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, ప్రతి ఆదివారం నిర్వహించు తరగతులకు హాజరై తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు, లింగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.